ఘనంగా దేవీశరన్నవరాత్రోత్సవాలు

కౌసల్యకాలనీలోని దుర్గామాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, కార్పొరేటర్ ఆగంరాజు ముదిరాజు



సుభాష్‌నగర్ డివిజన్.. ఎన్ఆర్ నాయక్‌నగర్‌లో

దుండిగల్,అక్టోబర్ 6 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లి కౌసల్య కాలనీలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ వేంకటశివ, శ్రీరామ ఆంజనేయ లలిత అమ్మవారి ఆలయంలో 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగంరాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి ఆదివారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు సందర్శించి పూజలు చేశారు. నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, కార్పొరేటర్ బాలాజీ నాయక్, నిజాంపేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, నాయకుడు చందు పాల్గొన్నారు.

ఆచాలీకుంట వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకున్న నిజాంపేట్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట జర్నలిస్ట్స్ కాలనీలో..

వారాహిదేవిగా అమ్మవారు

- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, నిజాంపేట్‌లోని శ్రీకనకదుర్గ అమ్మవారు ఆదివారం భక్తులకు వారాహిదేవిగా దర్శనం ఇచ్చారు. ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు.

- నిజాంపేట్ కార్పొరేషన్,14వ డివిజన్ పరిధిలోని ఆచారి కుంట చెరువు వద్ద సాయి బృందావనం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి, కార్పొరేటర్ రాజేశ్వరి చౌదరి అమ్మవారికి పూజలు చేశారు. బొబ్బ శ్రీనివాస్, సాయి బృందావనం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

- నిజాంపేట్ కార్పొరేషన్ 30వ డివిజన్ జర్నలిస్ట్స్ కాలనీలోని వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాలనీవాసులు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు.

- సుభాష్‌నగర్ డివిజన్ పరిధి, ఎస్ఆర్ నాయక్ నగర్‌లో దుర్గామాత మండపంలో జరిగిన పూజలో బీఆర్ఎస్ నాయకుడు గుబ్బల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ : కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో కనకదుర్గాదేవి ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. అమ్మవారిని శ్రీలలితా త్రిపురసుందరి దేవిగా అలంకరించారు. ఆలయ కమిటీ వ్యవస్థాపక చైర్మన్ బైరెడ్డి గోపాల్‌రెడ్డి, ప్రెసిడెంట్ రాధికరెడ్డి, కమిటీ సభ్యులు బొక్కా బాలయోగి, కృష్ణారావు, గౌరిశంకర్ పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శ్రీలలితా దేవిగా దర్శనమిచ్చారు. గణపతి పూజ, అంకురార్పణ, అభిషేకం, అర్చన, కుంకుమార్చన పూజలు జరిగాయి. అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ చెరుకు కుమారస్వామి కోరారు.



నిజాంపేట్‌లోని శ్రీకనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

ఆలయాల్లో అన్నదానం

జగద్గిరిగుట్ట, అక్టోబర్ 6 : బతుకమ్మ సంబురాలు, నవరాత్రి వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. జగద్గిరిగుట్టలోని సోమయ్య నగర్, దేవమ్మబస్తీ, మైసమ్మనగర్‌లో ఆదివారం పూజల అనంతరం నిర్వాహకులు అన్నదానం చేశారు. కార్పొరేటర్ జగన్, ఆర్య వైశ్య సంఘం జిల్లా ప్రతినిధి పార్థీప్రకాశ్‌గుప్త, జైహింద్, విఠల్, మల్లేశ్‌గౌడ్, స్థానికులు పాల్గొన్నారు. అలాగే సంజయ్‌పురికాలనీలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్‌యాదవ్, కిశోర్, నర్సింహ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి : కొండాపూర్ ప్రశాంతి నగర్‌లోని శ్రీ కట్టమైసమ్మ ఆలయంలో శ్రీలలితాదేవి అలంకరణలో

మియాపూర్ : వివేకానంద నగర్ డివిజన్ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు



ఆల్విన్ కాలనీ డివిజన్ శంషీగూడ కట్టమైసమ్మ ఆలయంలో అమ్మవారు లలితా పరమేశ్వరిగా దర్శనమిచ్చారు. బీఆర్ఎస్ నాయకుడు నీరుడు లక్ష్మణ్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా పూజలు చేశారు.

- మియాపూర్

జగద్గిరిగుట్ట : దేవమ్మబస్తీ ఆలయ పూజల్లో కార్పొరేటర్ జగన్

మాదాపూర్‌లోని శిల్పారామంలో శారీస్ ఆఫ్ ఇండియా, బతుకమ్మ ఉత్సవాల నేపథ్యంలో.. ఆదివారం టీకే సిస్టర్స్ డాక్టర్ సరోజ, డాక్టర్ సుజాత సంగీత కచేరి అలరించింది. జ్యోత్స్న శిష్య బృందం దేవీనవరాత్రుల నేపథ్యంలో ప్రదర్శించిన 'దేవిస్తుతి వైభవం' కూచిపూడి నృత్యరూపకం కనులవిందుగా సాగింది.

- కొండాపూర్

డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో పూజలు కొనసాగుతున్నాయి. ఆదివారం కార్పొరేటర్ సబీహాబేగం ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. అన్నప్రసాద వితరణను కార్పొరేటర్ ప్రారంభించారు.

- అల్లాపూర్

గచ్చిబౌలి – జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని శ్రీశ్రీ రాజరాజేశ్వరీ సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో రాజేశ్వరీ మాత నవరాత్రులలో భాగంగా ఆదివారం అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు.

కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని కనకదుర్గా ఆలయంలో...

దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూసాపేటలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం శ్రీగౌరి దేవిగా అమ్మవారు దర్శనం ఇచ్చారు. అమ్మవారిని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ దర్శించున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ చైర్మన్ సప్పిడి శ్రీనివాస రావు కృష్ణారావు, శ్రావణ్‌కుమార్ సన్మానించారు.

- మూసాపేట

చందానగర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన అమ్మవారు బాలాత్రిపుర సుందరి రూపంలో దర్శనమిచ్చారు. పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అమ్మ వారికి పూజలు చేశారు.

- కొండాపూర్

మాదాపూర్‌లోని శ్రీ దుర్గా మల్లేశ్వరీ ఆలయ ప్రాంగణంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసిన ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

- మాదాపూర్

జగద్గిరిగుట్ట : సంజయ్‌పురికాలనీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వడ్డిస్తున్న శేఖర్‌యాదవ్, నాయకులు

రక్తదానం చేయడం అభినందనీయం

రక్తదాన శిబిరం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 6 : యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం చింతపట్ల వెంకయ్య పార్క్‌లో ప్రింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రావణ్‌కుమార్, అంబటి శ్రీనివాస్, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి సంపూర్ణ భరోసా

మియాపూర్ : నిరుపేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి సంపూర్ణ భరోసా అందిస్తున్నదని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంనకు చెందిన మీర్‌ఆసిఫ్ అలీఖాన్‌కు రూ.లక్ష మంజూరు పత్రాన్ని గాంధీ ఆదివారం తన నివాసంలో అందజేశారు. కార్యక్రమంలో గణపతి జాకీర్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి మంజూరు పత్రం అందిస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ

● మాదాపూర్ డివిజన్ ఆదిత్యనగర్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి పనులపై కాలనీ వాసులు పీఏసీ చైర్మన్ గాంధీని ఆయన నివాసంలో కలిసి విన్నవించారు. గాంధీ మాట్లాడుతూ.. కాలనీలో సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరించి పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులను చేపడతామన్నారు. త్వరలో కాలనీలో పర్యటించి అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మాదాపూర్ : డివిజన్ అభివృద్ధికి ఆదివారం ఉదయం 11 గంటలకు పలు కాలనీల్లో రూ. 5 కోట్ల లక్షా 30 వేల వ్యయంతో చేపట్టనున్న కార్యక్రమాలకు ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ శంకుస్థాపన చేయనున్నారు. ఆదిత్యానగర్‌లో రూ. 73 లక్షలు, ఇజ్జత్ నగర్ కాలనీలో రూ. 69 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులతో పాటు వరదనీటి కాల్వనిర్మాణ పనులు, హైటెక్ ఫుడ్ కోర్ట్ నుంచి యశోద హాస్పిటల్ వరకు, భారత్ పెట్రోల్ పంప్ నుంచి హైటెక్ సిటీ ఫ్లై ఓవర్ వరకు రూ. 2.62 కోట్ల వ్యయంతో సర్వీస్ రోడ్డు విస్తరణకై సీసీ రోడ్డు నిర్మాణ పనులు, గోకుల్ ప్లాట్స్‌లో రూ. 93 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.

టీ - హబ్‌లో ముగిసిన 'ఉపాధి ఏఐ' సదస్సు

ఉపాధి ఏఐ సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు

కొండాపూర్, అక్టోబర్ 6 : తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలెడ్జ్ సిటీలోని టీ – హబ్‌లో రెండు రోజుల పాటు 'ఉపాధి ఏఐ' సదస్సును నిర్వహించారు.

కృతిమ మేధస్సు ద్వారా సంస్థలు, ప్రభుత్వ భాగస్వామ్యం, విద్యా విధానంలో మార్పులపై నిపుణులు చర్చించడంతో పాటు సలహాలు, సూచనలను అందజేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జయరాం తెలిపారు. ప్రస్తుతం ఏఐ ఆధారిత కృత్రిమ మేధస్సు ప్రాచుర్యం సాధిస్తుందని, యువత ఏఐ ఆధారిత టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలన్నారు. హెచ్ఆర్ సిబ్బంది, ఉద్యోగాన్వేషణలో ఉన్న యువతకు ఈ సదస్సు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, పాల్గొన్నారు.

హైడ్రా బాధితులకు అండగా ఉంటాం

దుండిగల్, అక్టోబర్ 6 : హైడ్రా పేరిట పేదలకు అన్యాయం చేస్తే సీపీఎం చూస్తూ ఊరుకోదని, పేదల పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడుతామని కుత్బుల్లాపూర్ మండలం సీపీఎం కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. ఆదివారం మండల మహాసభ షాపూర్‌నగర్‌లోని కామ్రేడ్ కమలాకర్‌రెడ్డి ప్రాంగణంలో నిర్వహించారు. జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలపై నియంత్రణ లేకుండా పేదలపై భారం మోపుతుందన్నారు. వరద సహాయక చర్యల్లో ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను చిన్నచూపు చూపుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలకు అధికమొత్తంలో నిధులు మంజూరు చేస్తూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను అమలు చేయాలని, మూసీ సుందరీకరణ పేరుతోటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా పేదల ఇండ్లు కూల్చడం అమానుషమని వాపోయారు.

షాపూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద సీపీఎం పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

పార్టీ పతాకం ఆవిష్కరించారు. అనంతరం పార్టీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా కీలుకాని లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులుగా పసుల అంజయ్య, బి.సత్యం, రావుల స్వాతి, ఈ.దేవదానం, డి.కరుణాకర్, ఎండీ జాకీర్ హుస్సేన్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ అశోక్, పార్టీ సభ్యులు కె.హరిప్రసాద్, జి.వెంకన్న, కె.బీరప్ప, పి.శంకర్, ఆర్.లక్ష్మి, ఆంజనేయులు, కె.మల్లారెడ్డి పాల్గొన్నారు.

బొటానికల్ గార్డెన్‌లో.. వన్యప్రాణి వారోత్సవాలు

శేరిలింగంపల్లి : కొత్తగూడ బొటానికల్ గార్డెన్‌లో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు సైక్లింగ్, ట్రెజర్ హంట్, ఫొటోగ్రఫీ పోటీలు, బర్డ్‌వాక్ నిర్వహించారు. . ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు సందడి చేశారు. ఉదయం ఫొటోగ్రఫీ పోటీల్లో 18 మంది, సైక్లింగ్‌లో 48 మంది పాల్గొన్నట్లు ఎకో టూరిజం డైరెక్టర్ రంజిత్ నాయక్ పేర్కొన్నారు.

దుండిగల్, అక్టోబర్ 6 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, 30వ డివిజన్ జర్నలిస్ట్స్‌కాలనీ సమీపంలోని చెర్ల ఎల్లమ్మతల్లి బోనాల జాతర ఆదివారం ఘనంగా జరిగింది. శ్రీచైతన్య కళాశాలలో పనిచేసే వర్కర్లు ప్రతిఏడాది అక్టోబర్‌లో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది.ఈ నేపథ్యంలో కళాశాల వర్కర్లు అమ్మ వారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. తమ పిల్లాపాపలను చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.

బాలుడు అదృశ్యం

మియాపూర్ , అక్టోబర్ 6 : మియాపూర్ ఠాణా పరిధిలోని న్యూ కాలనీకి చెందిన ఆరేండ్ల లక్కీ మూడు రోజుల క్రితం తప్పిపోయినట్లు మియాపూర్ పోలీసులు ఆదివారం తెలిపారు. మెట్రో సమీపంలో ఆడుకుంటూ తప్పిపోయినట్లు, బాలుడికి మాటలు రావని, చెవులు వినిపించవన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

● అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి (40) మియాపూర్ కూడలిలో శనివారం మృతిచెందినట్లు మియాపూర్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా మహారాణి దుర్గావతి జయంతి

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో మహారాణి దుర్గావతి జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు పాల్గొని దుర్గావతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డా.ఎమ్ఆర్ఎస్.రాజు, సూర్యనారాయణ, సత్య కాటేపల్లి, నరేంద్ర చౌదరి, కిశోర్, మైలారం అశోక్, రచ్చ చక్రధర్, అజయ్ కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాస్ భరత్ ముఖ్, రమేశ్, అంజి, విజయ్‌కుమార్, వెంకటేశ్వరరావు, జనార్దన్, మనోజ్ పటేల్, కవిత, దుర్గ, జగదీశ్, మన్సుఖ్, ప్రియదర్శిని పాల్గొన్నారు.

- దుండిగల్

సర్వే నం.58 నుంచి 226 వరకు రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలి

దుండిగల్,అక్టోబర్ 6 : కుత్బుల్లాపూర్ రెవెన్యూ పరిధిలోని పలుప్రాంతాల్లో అక్కడక్కడ వక్ఫ్ స్థలాలు ఉన్నాయన్న సాకుతో సర్వే నం. 58 నుంచి 226 వరకు ఉన్న భూములకు రిజిస్ట్రేషన్లు చేయకుండా సబ్ రిజిస్ట్రార్ నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పద్మానగర్ ఫేస్–2 కాలనీకి చెందిన ప్రజలు వాపోయారు. ఆదివారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను బాధితులు కలిసి వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో బుచ్చి లింగంగౌడ్, దుర్గారావు, ఓబుల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అప్పారావ్, రాజేశ్, సత్యనారాయణ, బ్రహ్మ, నవీన్, రవీందర్‌రెడ్డి, రాఘవులు, రామారావు, సత్యం, హర్ష, రంగారావు, కృష్ణమూర్తి, శ్రీనివాస్, ప్రభాకర్, వెంకన్న, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు వినతిపత్రం అందజేసిన బాధితులు

మైత్రినగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

కేపీహెచ్‌బీ కాలనీ : మైత్రినగర్ కాలనీలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మైత్రినగర్‌లో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులను కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘంతో కలిసి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. మైత్రినగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీలో అధ్యకుడిగా టి.అర్జున్‌రావు. ప్రధాన కార్యదర్శిగా ఎం.నవీన్‌కుమార్, కోశాధికారిగా సి.లక్ష్మీనారాయణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఈ.మాణిక్యం, ఉపాధ్యక్షులుగా ఈ.సాయికుమార్, షీలా రాజవ్, జాయింట్ సెక్రటరీలుగా సతీశ్‌కుమార్, రవికిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి.మహిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వి.బ్రహ్మచారి, మనోజ్‌బాంగ్, సరిత సోని, కె.సత్తిరెడ్డి, ఆర్.స్వామి, అడ్వైజర్లుగా కులశేఖర్, నారాయణరెడ్డి ఎన్నికైయ్యారు. కార్యక్రమంలో కాలనీ సీనియర్ నాయకులు జగ్గారావు, కేశిరెడ్డి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

మైత్రినగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ

IN THE COURT OF HONOURABLE SENIOR CIVIL JUDGE AT GODAVARIKHANI.
H.M.O.P. no 3 of 2024
Between:
Mothe Ravikanth ...petitioner
And
Yelamili Anuradha @ Mothe Anuradha ...Respondent
To,
Yelamili Anuradha @ Mothe Anuradha, w/o Mothe Ravikanth, d/o Raja rao, age: 30yrs, R/o 3-74, syrigam village, jalmuru mandal of Srikakulam district A.P.
Where as the above mentioned petitioner filed H.M.O.P against respondent and it is registered as H.M.O.P 3 of 2024, notices sent to your address where returned unserved and afore said case was posted on 25-10-2024 for your appearance and for filling counter if any. Take notice and to appear before the above said court in person or through an Advocate on the said date at 10:30 a.m. failing which the matter will be heard and determined in your absence as exparte.
//By the order of the court//
Through
Sd/- **S.AVINASH KUMAR**
Advocate, Gandhinagar,s Godavarikhani.
Mob:9948400429.